Regd. No. H 18.

ప్రతి 30 పైసలు

శుక్రవారం 9-2-73

"OLUCEM"
(ఓలూసెమ్)
వాటర్‌ప్రూఫ్ సిమెంటు పెయింటు
మీ ఇంటిగోడలకు రంగు రంగుల ఓలూసెమ్ వేయ్యండి అందంగానూ వుంటుంది. గోడలోనికి చెమ్మను చేర నివ్వదు. తయారుచేయువారు:
శోధన్ పెయింట్సు
శోధన నగర
నెల్లూరు-3. ఫోను: 506.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 5

"ఆల్‌విటాల్"
నరముల పటుత్వము, రక్తపుష్టి, వీర్యశక్తి కలిగించు నూతన టానిక్కు నానండును.
220 మి. లీ. రూ. 5-90 లు
450 మి. లీ. రూ. 10-90 లు
అన్ని మందులషాపులలోను దొరకును.
కోరినవారికి కేటలాగు ఉచితం
ఎ. యస్. ఫార్మా,
రాయాజీవీధి - నెల్లూరు.

# కాంగ్రెస్‌నాయకులు ఇరుకునపడ్డారు!

## ఢిల్లీసంప్రతింపులవిషయంలోభిన్నాభిప్రాయాలు?

రెండుమూడు రోజులుగా కాంగ్రెసు నాయకుల ధోరణి గమనిస్తే వారు ఇరుకునపడ్డారా అని అనుమానించవలసి వస్తుంది. కేంద్రంతో వ్యవహరించవలసిన తీరునుగూర్చి వారింతవరకు ఏకాభిప్రాయానికి రాలేకపోయారు; సంప్రతింపుల విషయంలో భిన్నాభిప్రాయాలు, పరస్పర విరుద్ధధోరణులు కలిగివున్నారని వారి సమాలోచనల వైఖరినిబట్టి చెప్పవచ్చు. ఢిల్లీకి వెళ్లాలని కొందరంటే, షరతులు అంగీకరించబడందే వెళ్ళకూడదని మరి కొందరు. అసలు వెళ్ళడం వెళ్లకపోవడం యిక కాంగ్రెసువారి అధీనంలో లేదు, సంయుక్త కార్యాచరణ సంఘం నిర్ణయిస్తేకాని ఎవరూ పోవడానికి వీల్లేదని కాంగ్రెసేతర నాయకులు అంటున్నారు. బి. వి. సుబ్బా



ఢిల్లీకి పోవడమా, మానడమా?

రెడ్డిగారు తనకు ఢిల్లీనుండి ఆహ్వానంవచ్చిందన్నారు. కాని తాను ముందుగా విధించిన షరత్తులు అమోదించబడితేనే ఢిల్లీకి వెళ్ళను అన్నారు. తర్వాత బేషరత్తుగా ఢిల్లీకి వెళ్ళి ప్రధానికి రాష్ట్ర పరిస్థితి వివరించవలసిన ఆవశ్యకత సుముఖత వ్యక్తపరిచారు. కొందరు మాజీమంత్రులు శాసనసభ్యుల సహకారం లభించిన సంప్రతింపులకు ఒప్పుకోవాలని తలపోస్తున్నారట. ఇట్లా కాంగ్రెసు నాయకులు పల్లగులాలు పడుతున్నారు. ఢిల్లీకి వెళ్ళడమా, మానడమా; వెళ్తే రాష్ట్రంలో ఏ పరిణామాలు ఏర్పడ్తాయో, వెళ్ళకపోతే కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఏ వైఖరి అనుసరిస్తుందో అనే తటాపటాయింపు వున్నట్లుంది. సంయుక్త కార్యాచరణ సంఘంలో వున్న కాంగ్రెసేతర నాయకులు తమను ఏ వర్గేశాలు అంటగట్టి ప్రచారం చేసారో అనే అనుమానాలు కూడా కొందరికి వున్నట్లుంది.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రకటనల్లోనే ఈ ద్వంద్వ వైఖరి, సందిగ్ధ పరిస్థితి

—కొరవ 4 వ పేజీలో

## కాంగ్రెస్ సోషలిస్టుఫోరం ద్విపాత్రాభినయం!

రాష్ట్రంలో పరిస్థితినిగూర్చి ప్రధాని ఇందిరాగాంధీకి రాష్ట్ర నాయకులెవరూ సరైన సూచనా ఇవ్వలేదని, యథార్థవిషయాలను ఆమె దృష్టికి తీసుకుపోలేదని, ఆమెను పెడదారిపట్టించారని ప్రధమ నాయకులు చేస్తున్న ఆరోపణ నిరాధారమైందికాదేమోననిపిస్తుంది. వాస్తవ పరిస్థితులను చెప్పలేపోవడమేకాదు, సమైక్యతకోసం తాము ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు వీరు చెప్పుకోవడంకూడా జరిగిందంటున్నారు. అందువల్లనే ప్రధాని ఆంధ్రోద్యమ విషయంలో పొరపాటు పడిందేమోనని పెద్దల అభిప్రాయం.



చెడ్డపేరు మీకే!

రాష్ట్రంలో వుండే సమైక్యతావాదులైన కాంగ్రెస్ శాసనసభ్యులు, మాజీమంత్రులు ఆంధ్రప్రాంతంలో అడుగుపెట్టలేకున్నారట. సమైక్యతావాదులుగా వారువస్తే ప్రజలు సహించేస్థితిలో లేరు; వేర్పాటువాదులుగా రావడానికి వారు సిద్ధంగా లేకపోవచ్చు, లేక ముఖంచెల్లకపోవచ్చు. వారికి-ప్రజలకుమధ్య అంత అగాధంఏర్పడిపోయింది.

కాని కేంద్రమంత్రులుగావుండే తెలుగువారు రావడానికి అభ్యంతరమేమిటో అర్థమేమి? మొన్నటివరకు కేంద్రంలో ఇద్దరే తెలుగువారున్నారు-డాక్టర్ కె. ఎల్. రావు శ్రీ కె.వి. రఘునాథరెడ్డి. వీరిద్దరూకూడా ఇప్పటికి ఆంధ్రప్రాంతంలో అడుగుపెట్టలేదు; ఆంధ్రలో పరిస్థితులు స్వయంగా పరిశీలించలేదు.

ఈ ఇద్దరిలోకూడా డాక్టర్ రావుగారు

—కొరవ 4 వ పేజీలో



## మరణము

30-1-1973 తేది సాయంకాలం 4-20 గంటలకు

మా అన్నగారు

శ్రీ మాంగుంట వెంకటసుబ్బారెడ్డిగారు

స్వర్గస్తులైనారు.

14-2-73 తేది బుధవారము ఉదయం

ఉత్తరక్రియలు

గూడూరులో మా స్వగృహమునందు జరుగును.

ఇట్లు సోదరులు,

మాంగుంట సుబ్బరామరెడ్డి,

,, రంగారెడ్డి,

,, బాలకృష్ణారెడ్డి.



## శ్రీ గోపాలరెడ్డిపై ఆగ్రహం ఎందుకు?

బుచ్చిసమితి కార్యాలయంలో వుండిన డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారి చిత్రపటాన్ని 6 తేది ఉద్యమకారులైన యువకులు తెచ్చి, నిరాహారదీక్షా శిబిరంముందు పగులగొట్టి, తగులబెట్టారట. పార్కుకొద్దున్న గోపాలరెడ్డి పేరును తుడిచివేసి తెలంగాణ పార్కు అని వ్రాశారట. పార్కు ప్రారంభోత్సవ శిలాఫలకంమీద, లోపల మరో ఫలకంమీదవున్న గోపాలరెడ్డిగారి పేరు గీరిపారవేశారట.

గోపాలరెడ్డిగారు గవర్నరైనప్పుడు, స్వర్గీయ దొడ్ల లక్ష్మినరసారెడ్డిగారి హయాంలో, సమితి కార్యాలయంలో స్వర్గీయ కాకాణి వెంకటరత్నంగారిచే ఆవిష్కరింపబడిన చిత్రపటం అది. శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి బుచ్చి పంచాయతీ అధ్యక్షుడుగానిర్మించి గోపాలరెడ్డిగారి నామకరణంచేసిన పార్కు అది. బుచ్చిలో నిరా

—కొరవ 4 వ పేజీలో

కామధేను శిల్కుస్
(APPROVED RETAIL CALICO SHOW ROOM)
న్యూ టెక్స్‌టైల్స్ షో - రూము
చిన్నబజారు (Tel; 946) నెల్లూరు.
మీ అభిరుచులకు అనుగుణంగా నాగరిక డిజైనులలో అన్నిరకములు తెప్పించియున్నాము.
కంచి - కొళ్ళగాల్
ధర్మవరం - బెనారస్
ఔరంగాబాద్ - వరయాత్
మాధవరం - మధుర
కోయంబత్తూరు - కోతంకోటం
గ్వాలియర్, కాల్‌సిల్కు, బొంబే డైయింగ్,
మఫత్‌లాల్ బెంగాల్ సూటింగులు
షర్టింగులు, ధోవతులు.
"స్ట్రాటా రెగ్జిబిట్ షర్టింగు" మావద్దేదొరకును
దయచేసి ఒకసారి విచ్చేయండి. అందరికోర్కెలు తీర్చగల కామధేనువు అని రుజువుకాగలదు.

